SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 71 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | సోమవారం 01-06-2026

## హైదరాబాద్ శివారులోని ముష్కిన్ చెరువు కబ్జా యత్నం భగ్నం



- చెరువు మధ్యలో కట్ట నిర్మించి.. రూ.5,500 కోట్ల భూకబ్జా కుట్రను భగ్నం చేసిన హైడ్రా
- చెరువు మధ్యలో నిర్మించిన అక్రమ కట్టను కూల్చివేసిన హైడ్రా

## రాష్ట్రంలో సైబర్ నేరాల కట్టడికి
# 'ఏపీ సైబర్ గార్డ్' ఏర్పాటు

### డిజిటల్ అరెస్టులని ఫోన్ చేసేవాళ్లు అరెస్టవ్వాలి

- ఫిర్యాదు అందిన వెంటనే జీరో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశాలు
- ఆరు స్తంభాల వ్యవస్థతో సైబర్ నేరాలను అరికట్టేందుకు పోలీసు శాఖ ప్రణాళిక
- ఏపీలో నేరం చేస్తే తప్పించుకోలేమనే భయం నేరగాళ్లకు కలగాలని సీఎం స్పష్టం



అమరావతి: "డిజిటల్ అరెస్ట్ పేరుతో ఫోన్లు చేసి ప్రజలను భయపెడుతూ డబ్బులు దోచుకునే వారే అరెస్ట్ కావాలి. ఆ దిశగా కఠిన చర్యలు తీసుకోవాలి" మిగతా 2 లో


2లో

## నిన్ను దీవానాగాడు అంటే తప్పా? ధిమాక్ లేనోడు అంటే తప్పా?"

### నాలుగు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారు: కేటీఆర్

- ముషీరాబాద్ బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో పాల్గొన్న కేటీఆర్
- గ్రామాల్లో జనాలు కాంగ్రెస్ ను దారుణంగా తిడుతున్నారని వ్యాఖ్య
- కరెంటు కూడా సరిగా ఇవ్వడం లేదని విమర్శ

హైదరాబాద్: తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ సెగలు మరింత మిగతా 2 లో

## వచ్చే ఏడాది కేటీఆర్ పాదయాత్ర..
# కేసీఆర్ బస్సు యాత్ర

### అసెంబ్లీ ఎన్నికల దిశగా క్షేత్ర స్థాయిలో జోరు పెంచే యోచన

- బీఆర్ఎస్ భారీ వ్యూహం.. కేసీఆర్ దూకుడు
- కాంగ్రెస్ హామీల అమలు వైఫల్యంపై నిరంతర రాజకీయ దాడి
- కాంగ్రెస్ వ్యతిరేక ఓటు బీజేపీ వైపు వెళ్లకుండా ప్రత్యేక ప్రణాళిక
- సంస్థాగతంగా పార్టీ బలోపేతం దిశగా కార్యాచరణ షురూ
- 'సర్'పై అవగాహన పేరిట గ్రేటర్ ఎన్నికలపై స్పెషల్ నజర్
- 'జెన్ జీ'ని చేరుకోవడం లక్ష్యంగా ప్రత్యేకంగా ముఖాముఖీలు




హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిస్తున్న రాజకీయ పోరుకు మరింత పదును పెట్టేందుకు బీఆర్ఎస్ సన్నద్ధమైంది. ఎన్నికల హామీల అమలులో వైఫల్యం, మిగతా 2 లో

## సీఎల్పీ సమావేశానికి ముందే
# గవర్నర్‌తో డీకే భేటీ



కర్ణాటక: కర్ణాటక ముఖ్యమంత్రి పదవి ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ అనూహ్యంగా పావులు కదిపారు. కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశం జరగడానికి ముందే ఆయన శనివారం గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్‌తో భేటీ కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. తన సోదరుడు, మాజీ ఎంపీ మిగతా 2 లో


## మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు

### సీయూఈటీ యూజీ 2026 పరీక్షలో సాంకేతిక లోపం

- పలు కేంద్రాల్లో రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభం
- సమస్యను పరిష్కరించామని, అదనపు సమయం ఇస్తామని ఎన్టీఏ ప్రకటన
- విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారంటూ కేంద్రంపై రాహుల్ గాంధీ ఆగ్రహం



ఢిల్లీ: దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో ఇవాళ కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ) 2026 పరీక్షలో సాంకేతిక లోపం తలెత్తింది. దీనివల్ల రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ సమస్యను మిగతా 2 లో



## సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారు దేశ రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొస్తాయి

- "వెలుగులోకి వస్తున్న వైఎస్ కుటుంబ అరాచకాలు నాకు కూడా తెలియవు
- మావోయిస్టులు తుపాకులతో రాజ్యాధికారాన్ని సాధించలేరు
- రెండు బిల్లులను విడదీసి చూడాల్సిన అవసరం లేదు.

అమరావతి: గొడ్డలి పార్టీ అని ప్రజల్లోకి వెళ్లే కొద్ది సైకోలో ఫ్రస్ట్రేషన్ పెరుగుతోందని సీఎం చంద్రబాబు విమర్శించారు. మిగతా 2 లో

# పోలవరం అడవుల్లో పులి సంచారం.. అధికారులకు పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

### పులి దాడిలో 9 దూడలు మృతి చెందడంపై అధికారుల అప్రమత్తం

అమరావతి: పోలవరం జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఉన్నతాధికారులను అప్రమత్తం



పులిని బంధించాలని అటవీ శాఖకు డిప్యూటీ సీఎం ఆదేశం అధునాతన టెక్నాలజీతో 24 గంటల పర్యవేక్షణకు ఏర్పాట్లు

## ప్రాజెక్టుల పూర్తికి తగడువు విధించండి: సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు


2లో

- రాష్ట్రంలోని మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యాన్ని సహించేది లేదు

## నెలలో మూడు రోజులు వారి కోసం
# సమయం కేటాయిస్తా

### క్షేత్రస్థాయి కార్యకర్తలను తాను 10 రోజులకోసారి కలుస్తా

- ఇకపై 10 రోజులకోసారి కార్యకర్తలను కలుస్తా
- అప్పుడు పనిచేసిన వారిని ఇప్పుడు పరిగణనలోకి తీసుకోవాలి..
- సోషల్ మీడియాలో వ్యక్తిగత ప్రచారమేనా.. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల గురించి చెప్పరా?
- పీఏసీ సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డి చురక




హైదరాబాద్: ఇకపై క్షేత్రస్థాయి కార్యకర్తలను తాను 10 రోజులకోసారి కలుస్తానని.. నెలలో మూడు రోజులు వారి కోసం సమయం కేటాయిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అందరూ పార్టీ కోసం కష్టపడి పనిచేయాల్సిందేనన్నారు. గాంధీభవన్‌లో జరిగిన కాంగ్రెస్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. "మంత్రులు.. తాము ఇన్‌ఛార్జిగా ఉన్న జిల్లాకు ప్రతి 10 రోజుల్లో ఒకరోజు వెళ్లి.. పార్టీ కార్యక్రమాల కోసం పూర్తిగా సమయం కేటాయించాలి. మిగతా 2 లో


2లో

## రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది

- మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,
- తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా, నిస్సిగ్గుగా వ్యవహరిస్తోంది
- రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు: కిషన్ రెడ్డి
- రైతులు ఇబ్బంది పడుతుంటే.. మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని విమర్శ




## 114 సంస్థలకు 1,269 ఎకరాల
# భూమిని కేటాయించాం

- అమరావతిలో 114 సంస్థలకు భూముల కేటాయింపు
- వీటిలో 70 ప్రభుత్వ సంస్థలు, 44 ప్రైవేటు సంస్థలు ఉన్నాయని వెల్లడి
- తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదన్న మంత్రి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి భూ కేటాయింపులు, నిర్మాణ పనుల పురోగతిపై మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ మిగతా 2 లో

## 62 ఏళ్ల కాపురానికి ఇప్పుడు డైవర్స్ ఏంటి..?

విష్ణుకుమార్ రాజు వ్యాఖ్యలు వైరల్



**ఉత్తరాంధ్ర ప్రతినిధి మే 31 (సీమకిరణం న్యూస్) :** విశాఖ ఎయిర్‌పోర్ట్ భవిష్యత్తుపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గూగుల్, టీసీఎస్ వంటి ప్రముఖ సంస్థలు ఉన్న విశాఖ నగరానికి ఎయిర్‌పోర్ట్ లేకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉన్న విశాఖ ఎయిర్‌పోర్ట్‌ను పక్కనపెట్టి కేవలం బోగాపురం ఎయిర్‌పోర్ట్‌పైనే ఆధారపడతామనడం సరైన నిర్ణయం కాదన్నారు. “62 ఏళ్లుగా కలిసి కాపురం చేసిన భార్యాభర్తలు ఇప్పుడు విడాకులు తీసుకుంటామంటే ఎలా ఉంటుందో.. విశాఖకు ఉన్న ఎయిర్‌పోర్ట్‌ను తీసేసి బోగాపురం మాత్రమే ఉంటుందని చెప్పడం కూడా అలాంటిదే” అంటూ ఆయన వ్యాఖ్యానించారు. విశాఖ నగర అభివృద్ధి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

## ఆత్మరక్షణే లక్ష్యం కిక్ బాక్సింగ్ క్యాంప్‌లో విద్యార్థులకు ప్రోత్సాహం అందించిన ఈతలపాక సుజాత



**ఉత్తరాంధ్ర ప్రతినిధి మే 31 (సీమకిరణం న్యూస్) :** విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలను అలవర్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఉచిత కిక్ బాక్సింగ్ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఈతలపాక సుజాత సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని 56వ వార్డు పరిధిలో గల కంచరపాలెం ఆర్‌పీపేట ఉన్నత పాఠశాలలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు, జోనల్ కమిషనర్ హైమావతి పర్యవేక్షణలో అల్ ఇండియా ఎన్షియంట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మరియు టైగర్ కిక్ బాక్సింగ్ కౌన్సిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మాస్టర్ గుండి జానకి రామ్ నేతృత్వంలో ఉచిత కిక్ బాక్సింగ్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా క్యాంప్‌ను సందర్శించిన ఈతలపాక సుజాత, కిక్ బాక్సింగ్ శిక్షణ పొందుతున్న చిన్నారులకు తన సొంత నిధులతో పాలు ప్యాకెట్లు, చాక్లెట్ క్రీమ్ కేకులు, ఉడికించిన కోడిగుడ్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. విద్యార్థులతో మమేకమై వారి అభ్యాసాన్ని పరిశీలించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా ఆడపిల్లలు కిక్ బాక్సింగ్, కరాటే వంటి ఆత్మరక్షణ క్రీడలను తప్పనిసరిగా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనే కాకుండా అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబర్చి తమ కుటుంబానికి, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 56వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ కార్తీక్ యాదవ్, బి. శ్రీకాంత్, కె. కోటేశ్వరరావు, కోచ్ గుండి జానకి రామ్, అసిస్టెంట్ కోచ్ బి. భరత్ తదితరులు పాల్గొన్నారు. “క్రీడలతో శక్తి.. ఆత్మరక్షణతో భద్రత.. విద్యార్థుల అభివృద్ధికి సుజాత చేయూత” అంటూ కార్యక్రమం ప్రశంసలు అందుకుంది.

## విధి నిర్వహణలో ఉన్న హోంగార్డుపై దాడి దురదృష్టకరం.హోం మంత్రి అనిత





**ఉత్తరాంధ్ర ప్రతినిధి, మే 31(సీమకిరణం న్యూస్) :** విధి నిర్వహణలో ఉన్న హోంగార్డు వెంకటరమణపై కత్తితో దాడి జరగడం అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. లంకెలపాలెం వద్ద విధులు నిర్వర్తిస్తున్న సమయంలో దుండగుల దాడికి గురై గాయపడిన హోంగార్డు వెంకటరమణ ప్రస్తుతం షీలా నగర్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆదివారం ఆసుపత్రికి వెళ్లిన హోం మంత్రి అనిత, వెంకటరమణను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న హోంగార్డు వెంకటరమణపై కత్తితో దాడి చేయడం తీవ్రంగా ఖండించదగిన చర్య అని అన్నారు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలు అయినప్పటికీ, పోలీసులు వెంటనే స్పందించి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారని తెలిపారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో వెంకటరమణ చికిత్స పొందుతున్నారని చెప్పారు. ఘటనకు పాల్పడిన నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తుందని, అవసరమైన పటిష్ట చర్యలు చేపడతామని పేర్కొన్నారు. పోలీసులు ప్రజల భద్రత కోసం అనునిత్యం కష్టపడి విధులు నిర్వహిస్తున్నారని, వారి విధుల నిర్వహణకు ప్రజలు కూడా సహకరించాలని హోం మంత్రి విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిపై దాడులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.

# వేసవి దాహార్తికి చల్లని ఉపశమనం



సొంత ఖర్చులతో మజ్జిగ పంపిణీ చేసిన బల”రామ యూత్



**వెల్దుర్తి, మే 31,(సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో మండుతున్న ఎండలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన బల”రామ యూత్ యువకులు సేవా భావాన్ని చాటుకున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో స్వచ్ఛందంగా తమ సొంత ఖర్చులతో ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా దాహార్తితో అలమటిస్తున్న ప్రయాణికులు, కూలీలు, వృద్ధులు, విద్యార్థులు చలివేంద్రాన్ని ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేవలం చల్లని తాగునీరు మాత్రమే కాకుండా శరీరానికి చలువనిచ్చే మజ్జిగను కూడా అందుబాటులో ఉంచాలని భావించిన యువకులు ముందుకు వచ్చారు. తమ సొంత నిధులతో మజ్జిగను తయారు చేసి చలివేంద్రం వద్దకు వచ్చే ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు యువకుల సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో మజ్జిగ పంపిణీ చేయడం వల్ల ఉపశమనం లభించిందని తెలిపారు. యువకుల సామాజిక బాధ్యత, మానవతా దృక్పథం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోందని గ్రామస్థులు కొనియాడారు. ప్రజా సేవే పరమావధిగా భావించి ఎలాంటి ప్రచార ఆర్భాటాలకు పోకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్థానిక ప్రముఖులు పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు మరింత మంది యువత ముందుకు రావాలని కోరారు. వెల్దుర్తి యువకుల సేవా తపనకు గ్రామ ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ ఏసు, ఎర్ర బజారు, నరేష్,పసుల సిద్ధ,వెంకట్రాముడు, రాంబాబు, పవన్, శ్రీరాం,సతీష్, ప్రేమ్ కుమార్, సతీష్ ఆటో కృష్ణ, మదిరాజు, ఆటో బాలు, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1 నుంచి విశాఖ రైల్వే జోన్ ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల సాకారం

అభివృద్ధికి కొత్త ఇంజిన్‌గా దక్షిణ కోస్తా రైల్వే జోన్

విశాఖ రైల్వే జోన్ కేవలం పరిపాలనా విభాగం కాదు..

ఉత్తరాంధ్ర భవిష్యత్తును మార్చే అభివృద్ధి వేదిక

రైల్వే ఉద్యోగులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన

రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్



**ఉత్తరాంధ్ర ప్రతినిధి మే 31(సీమకిరణం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో రాష్ట్రానికి ఇచ్చిన అత్యంత కీలక హామీలలో ఒకటైన విశాఖ రైల్వే జోన్ జూన్ 1వ తేదీ నుంచి పూర్తి స్థాయిలో కార్యాచరణ ప్రారంభించనున్న నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రజలకు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దశాబ్దాలుగా ఉత్తరాంధ్ర ప్రజలు ఎదురుచూస్తున్న రైల్వే జోన్ కల సాకారం కావడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ప్రస్తుతానికి విశాఖపట్నం సిరిపురం డెక్ లో తాత్కాలిక భవనం నందు కార్యాచరణ మొదలుకాబోతుందని జోన్ కొరకు ఇప్పటికే 3,532 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో రైల్వే జోన్ కార్యాలయ సముదాయం దాదాపు రూ.15.50 కోట్ల వ్యయంతో నిర్మించబోయే భవనం ద్వారా పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం కానుందని తెలిపారు. విశాఖ కేంద్రంగా ఏర్పడుతున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుందని అన్నారు. ప్రస్తుతం వాల్తేరు డివిజన్ పరిధిలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతో పాటు ఒడిశాలోని కొన్ని ప్రాంతాలకు సంబంధించిన రైల్వే పరిపాలన ఇకపై విశాఖ కేంద్రంగా మరింత సమర్థవంతంగా కొనసాగనుందని తెలిపారు. రైల్వే పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు, ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. రైల్వే జోన్ ఏర్పాటుతో కొత్త రైల్వే ప్రాజెక్టులు, ప్రయాణికుల సౌకర్యాల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి, సరుకు రవాణా సామర్థ్యాల పెంపు, పారిశ్రామిక ప్రగతి, ఉపాధి అవకాశాల కల్పనకు విస్తృత అవకాశాలు ఏర్పడనున్నాయని ఎంపీ పేర్కొన్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల అభివృద్ధికి ఈ జోన్ కీలక మలుపు కానుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలుపై ప్రత్యేక దృష్టి సారించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం కేంద్రంతో నిరంతర సమన్వయం కొనసాగించిందని తెలియజేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ చిత్తశుద్ధి,కృషి ఫలితంగానే విశాఖ రైల్వే జోన్ కార్యాచరణ దశకు చేరుకుందని అన్నారు. రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా కేంద్ర రైల్వే శాఖతో, ముఖ్యంగా రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో సమన్వయం చేసుకోవడం తో పాటుగా నిరంతరం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పలు కీలక రైల్వే ప్రాజెక్టుల పురోగతికి కృషి చేస్తున్నామన్నారు. విశాఖ రైల్వే జోన్ ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, ఉపాధి కల్పనకు శక్తివంతమైన ఇంజిన్‌గా మారబోతుందని ఈ సందర్భంగా ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ రైల్వే జోన్ అనేది కేవలం ఒక పరిపాలనా కార్యాలయం కాదు.. ఉత్తరాంధ్ర భవిష్యత్తును తీర్చిదిద్దే అభివృద్ధి వేదిక. ప్రాంతీయ ఆకాంక్షలకు, ఆర్థిక ప్రగతికి, యువత ఉపాధి అవకాశాలకు ఇది కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది అని పేర్కొన్నారు.

## ఆసక్తిదాయకంగా, ఆనందంగా మరియు ఆలోచింపజేసిన ‘విసిసి’ సమ్మర్ క్యాంప్ ముగింపు

**ఉత్తరాంధ్ర ప్రతినిధి మే 31 (సీమకిరణం న్యూస్) :** వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ (వి సి సి) ఆధ్వర్యంలో కొమ్మాది లోని చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో ఈనెల 28 నుండి 31 వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించిన విద్యార్థుల రెసిడెన్షియల్ వేసవి శిబిరం అత్యంత ఆసక్తిదాయకంగా ముగిసింది. విశాఖ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఆరో తరగతి నుండి డిగ్రీ చదువుతున్న సుమారు 250 మంది విద్యార్థులు ఈ శిబిరంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్యాంపులో విద్యార్థుల మేధో వికాసానికి, సామాజిక అవగాహనకు తోడ్పడేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి రోజు విద్యార్థులు బృందాలుగా ఏర్పడి సామాజిక అంశాలపై చిరునాటికలు ప్రదర్శించారు. ముఖ్యంగా విశాఖలో వ్యవసాయ భూములు ఫ్యాక్టరీలుగా మారుతున్న క్రమాన్ని, రైతుల కష్టాలను ప్రతిబింబిస్తూ ప్రదర్శించిన ‘రైతే రాజు’ నాటిక అందరినీ ఆలోచింపజేసింది. డిజిటలైజేషన్ ప్రభావం, వాతావరణ మార్పులు, స్త్రీ-పురుష సమానత్వం, మూఢనమ్మకాల నిర్మూలన, పుస్తకాల ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులు చర్చించి ప్రదర్శనలు ఇచ్చారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి వైఆర్కె ప్రసాద్ విద్యార్థులకు ‘విశ్వం రహస్యాలు-భూమి పుట్టుక’పై అవగాహన కల్పించగా, రాత్రి చెట్టును కాపాడేందుకు, బాల్యవివాహాలు పై పోరాడే కథాంశంతో కూడిన ‘గాంధీ తాత చెట్టు’ సినిమాను ప్రదర్శించారు. రెండవ రోజు జనవిజ్ఞాన వేదిక (హైదరాబాద్) ప్రతినిధి చంద్రయ్య విద్యార్థులకు ‘ఫన్ మ్యాథ్స్, ఫన్ సైన్స్’ ద్వారా సులువుగా నేర్చుకునే పద్ధతులను, సైన్స్ మ్యాజిక్స్‌ను వివరించారు. కన్సర్న్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పీకే జోస్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవా దృక్పథాన్ని, మానవ విలువలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. రాత్రి వాతావరణ మార్పులు, డిజిటలైజేషన్ బిల్లులపై లి‘మాక్ పార్లమెంట్’లి నిర్వహించారు. విద్యార్థులు



అధికార, ప్రతిపక్షాలుగా విడిపోయి బిల్లులపై చర్చించే విధానాన్ని, పార్లమెంట్ పనితీరును ప్రాక్టికల్‌గా నేర్చుకున్నారు. మాక్ పార్లమెంట్ ను సృజన వాణి ప్రతినిధి స్వాతి నిర్వహించారు. మూడవ రోజు ఉదయం డాక్ యార్డ్ విశ్రాంతి ఉద్యోగి చిన్నారావు నేతృత్వంలో కాలేజీని ఆనుకుని ఉన్న కొండపైకి ట్రెక్కింగ్ నిర్వహించారు. ఇది విద్యార్థులకు సరికొత్త అనుభూతిని ఇచ్చింది. అనంతరం జువనైల్ బోర్డు మాజీ మెంబర్, ఆసరా చారిటబుల్ సొసైటీ ప్రెసిడెంట్ సునీత మాట్లాడుతూ.. పిల్లలు తెలియకుండా పడుతున్న చట్టపరమైన ఇబ్బందులు, గంజాయి, మాదకద్రవ్యాల రవాణా వంటి నేరాల గురించి వివరించి.. పోక్సో (పోక్సో) చట్టంపై, యాంగర్ కంట్రోల్‌పై అవగాహన కల్పించారు. మధ్యాహ్నం విశ్రాంత రైల్వే ఉద్యోగి లక్ష్మణరావు ఆధ్వర్యంలో క్విజ్, మ్యూజిక్ గేమ్స్ జరిగాయి. కథల ప్రాధాన్యత, బాలల్లో అవి తెచ్చే మానసిక మార్పుల గురించి ప్రముఖ కథా రచయిత జెపి శర్మ వివరించారు. రాత్రి విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ప్రజానాట్యమండలి బృందం సహకారాన్ని అందించింది. నాలుగవ రోజు ఉదయం ఎల్జే నాయుడు బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ‘ట్రెజర్ హంట్’ ఆటలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా క్లూస్ వెతుకుతూ క్యాంపస్ అంతా సందడి చేశారు.



ఇది వారిలో పట్టుదలను, సునిశిత జ్ఞానాన్ని పెంపొందించింది. అనంతరం విజయ్ కుమార్ మ్యాజిక్ శిక్షణ ఇచ్చారు. వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ కే. రమాప్రభ విద్యార్థులతో మాట్లాడుతూ.. ప్రస్తుతం పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి శారీరక, మానసిక అభివృద్ధిపై చర్చించారు. క్లబ్ యొక్క వార్షిక ప్రణాళికపై విద్యార్థుల నుంచి సలహాలు స్వీకరించారు. ఈ క్యాంపు విద్యార్థుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని, ముగింపులో పిల్లలు ఇచ్చిన ఫీడ్ బ్యాక్ ద్వారా ఇది స్పష్టమైందని క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ శిబిరానికి వసతి కల్పించిన చైతన్య కాలేజీ యాజమాన్యానికి, సహకరించిన దాతలకు, అతిథులకు, వాలంటీర్లకు పిల్లలను పంపిన తల్లిదండ్రులకు వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. క్యాంపు నిర్వహణలో కోఆర్డినేటర్ పి. సతీష్, పుష్ప, కరుణ, చిట్టి రాణి, ప్రమీల, శ్రీదేవి, అప్పారావు, కొండమ్మ స్వర్ణలత, మణి పాల్గొన్నారు.

## రూపాయి రక్షణే లక్ష్యం..
## కేంద్రం అలర్ట్ దిగుమతులపై కఠిన ఆంక్షలు..!




అంతర్జాతీయ మార్కెట్‌లో భారత రూపాయి విలువ క్రమంగా పడిపోవడం కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో కనిష్టానికి పడిపోవడంతో, ఆర్థిక వ్యవస్థను కాపాడుకునేందుకు ప్రభుత్వం ఇప్పుడు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగింది. దేశం భారీ దిగుమతుల బిల్లును తక్షణమే నియంత్రించడానికి, భారతదేశానికి ప్రత్యేకంగా అవసరం లేని లేదా దేశీయంగా సులభంగా ఉత్పత్తి చేయగల విదేశీ వస్తువుల దిగుమతులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత రూపాయి విలువ క్రమంగా పడిపోవడం కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో కనిష్టానికి పడిపోవడంతో, ఆర్థిక వ్యవస్థను కాపాడుకునేందుకు ప్రభుత్వం ఇప్పుడు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగింది. దేశం భారీ దిగుమతుల బిల్లును తక్షణమే నియంత్రించడానికి, భారతదేశానికి ప్రత్యేకంగా అవసరం లేని లేదా దేశీయంగా సులభంగా ఉత్పత్తి చేయగల విదేశీ వస్తువుల దిగుమతులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతోంది. ఈ వ్యూహాత్మక చర్య రూపాయి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, దేశంలోని తయారీ రంగానికి (మేక్ ఇన్ ఇండియా) ఒక పెద్ద ప్రోత్సాహాన్ని అందిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. రూపాయి విలువ నిరంతరం పడిపోవడం ప్రభుత్వ గుండెచప్పుడును పెంచింది. ఇటీవలే మంగళవారం (మే 19) నాడు, భారత రూపాయి డాలర్‌తో పోలిస్తే రూ. 96.5 వద్ద కొత్త రికార్డు కనిష్ట స్థాయికి పడిపోయింది. అంతకుముందు సోమవారం నాటి ముగింపు రూ. 96.34 తో పోలిస్తే ఇది మరింత దిగజారింది. రూపాయి బలహీనపడటం దేశ వాణిజ్య లోటుపై స్పష్టంగా కనిపిస్తోంది. అధికారిక గణాంకాల ప్రకారం, భారతదేశ వాణిజ్య లోటు మార్చిలో 20.7వి బిలియన్ డాలర్ల నుండి ఏప్రిల్ నాటికి ఏకంగా 28.4 బిలియన్ డాలర్లకు పెరిగింది. విదేశీ పెట్టుబడులు మందగించిన నేపథ్యంలో, నిధుల తరలింపు మరియు చెల్లింపుల బ్యాలెన్స్ పై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మనం ఇదే రీతిన పెద్ద మొత్తంలో డబ్బును విదేశీ వస్తువుల కోసం విదేశాలకు పంపడం కొనసాగిస్తే, అది దేశ మొత్తం ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్షంగా, ప్రతికూలంగా ప్రభావం చూపుతుంది. దీని పర్యవసానాలను చివరకు ద్రవ్యోల్బణం, పెరిగే ధరల రూపంలో సామాన్యుడే భరించాల్సి వస్తుంది.ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న ఈ ఒత్తిడిని తగ్గించేందుకు, వచ్చే వారం ఒక ఉన్నత స్థాయి అంతర్-మంత్రిత్వ శాఖల అత్యవసర సమావేశం జరగనుంది. ఈ కీలక సమావేశానికి ఆర్థిక, వాణిజ్య శాఖలతో సహా పలు కీలక మౌలిక సదుపాయాల మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ముఖ్యంగా పశ్చిమ ఆసియాలో నెలకొన్న ప్రస్తుత భౌగోళిక-రాజకీయ సంక్షోభం నేపథ్యంలో, దిగుమతుల భారాన్ని తగ్గించి, దేశీయ ఆదాయాన్ని పెంచేందుకు గల తక్షణ మార్గాలను ఈ సమావేశంలో తీవ్రంగా పరిశీలించనున్నారు.భారతదేశంలోనే తగినంత పరిమాణంలో ఉత్పత్తి అయ్యే అనేక ఉత్పత్తులు ఇంకా విదేశాల నుండి దేశంలోకి దిగుమతి అవుతున్నాయని అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. ఈ అనవసర దిగుమతులు రూపాయిపై అదనపు భారాన్ని మోపుతున్నాయి. పరిస్థితి తీవ్రతను బట్టి, ప్రభుత్వం అటువంటి వస్తువులపై కస్టమ్స్ సుంకాలను భారీగా పెంచవచ్చు లేదా వాటి దిగుమతులపై నేరుగా కఠినమైన ఆంక్షలు, కోటాలను విధించవచ్చు.ప్రభుత్వ వ్యూహం చాలా స్పష్టంగా ఉంది: దేశీయంగా తయారు చేయగలిగిన వస్తువులను విదేశాల నుండి భారీగా డబ్బు చెల్లించి ఎందుకు దిగుమతి చేసుకోవాలి? ఇటీవల, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, దేశీయంగా కొనుగోలు చేయగల ఉత్పత్తులను విదేశాల నుండి దిగుమతి చేసుకోవద్దని దిగుమతిదారులకు, వ్యాపారవేత్తలకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. విదేశాలపై ఆధారపడటం తగ్గించి, భారతదేశంలోనే తయారీ అవకాశాలను అన్వేషించాలని ఆయన వారికి సూచించారు.ప్రభుత్వం ఇప్పుడు చౌకైన, నాణ్యత లేని విదేశీ వస్తువుల ప్రవేశాన్ని పూర్తిగా నిరోధించే పనిలో పడింది. ఈ దిశగా, తక్షణమే నిషేధించగల లేదా ఆంక్షలు విధించగల ఉత్పత్తుల జాబితాను సిద్ధం చేయమని అన్ని మంత్రిత్వ శాఖలను కోరడం జరిగింది. గమనించదగ్గ విషయం ఏమిటంటే, దేశంలో పెరుగుతున్న బంగారం దిగుమతి బిల్లును అరికట్టడానికి గత వారమే ప్రభుత్వం పసిడిపై కస్టమ్స్ సుంకాలను గణనీయంగా పెంచింది. విదేశీ వస్తువులపై సుంకాల పెంపు, నియంత్రణలు దేశీయ పరిశ్రమలకు రక్షణ కవచంగా మారనున్నాయి.అయితే, ఈ మొత్తం ప్రక్రియను ప్రభుత్వం తొందరపాటుతో కాకుండా, చాలా వ్యూహాత్మకంగా చేపట్టనుంది. ఏవైనా కొత్త ఆంక్షలను చాలా జాగ్రత్తగా, నిర్దిష్ట కాలపరిమితిలోగా అమలు చేస్తామని ఒక సీనియర్ అధికారి స్పష్టం చేశారు. నిత్యావసర వస్తువుల కీలక సరఫరా గొలుసుపై గానీ, ముడిసరుకుపై ఆధారపడే దేశీయ తయారీ రంగంపై గానీ ఇవి ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపకుండా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.మొత్తంమీద, విలాసవంతమైన, అత్యవసరం కాని దిగుమతులను పరిమితం చేయడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువకు మద్దతు ఇవ్వడమే ప్రభుత్వ అంతిమ లక్ష్యం. దీనివల్ల భారతదేశంలో స్వదేశీ ఉత్పత్తి పెరిగి, సరికొత్త ఉపాధి అవకాశాలు ఏర్పడటమే కాకుండా, దేశీయ పరిశ్రమలకు ఎంతో అవసరమైన ఊతం లభిస్తుంది.

## పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి బిగ్ న్యూస్..
## ఈ వివరాలు చెక్ చేస్కోండి తప్పులుంటే సమస్యలే..



ఈపీఎఫ్ఓలో ఖాతాదారులుగా ఉన్నారా.. అయితే మీకో అలర్ట్. కేవైసీ వివరాలు అనేది ఎప్పుడూ కరెక్ట్‌గా ఉండేలా చూసుకోవాలి. లేకపోతే పీఎఫ్ సేవలు పొందటంలో మీకు ఇబ్బందులు ఎదురుకావొచ్చు. యూఏఎన్ పోర్టల్‌లోకి వెళ్లి మీరు సులువుగా కేవైసీ వివరాలు అప్డేట్ చేసుకోవచ్చు. అదెలా అంటే..ఈపీఎఫ్ఓ ఖాతాదారులు తమ పీఎఫ్ అకౌంట్లో ఎప్పుడూ వివరాలు సరి చూసుకుంటూ ఉండాలి. కేవైసీ వివరాలు కరెక్ట్‌గా ఉన్నాయా..? లేదా? అనేది చెక్ చేసుకోవాలి. ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్ వివరాల్లో తప్పులు లేకుండా చేసుకోవాలి. ఒకవేళ తప్పుడు వివరాలు ఉంటే ఈపీఎఫ్ఓ క్లెయిమ్స్, బదిలీలు, కేవైసీ వెరిఫికేషన్ ప్రక్రియ వంటి సేవల్లో అంతరాయం కలగొచ్చు. ఈపీఎఫ్ఓ సేవలు సజావుగా పొందేందుకు యూఏఎన్ పోర్టల్‌లో కేవైసీ వివరాలు అప్డేట్‌గా ఉంచుకోవాలి. ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలను లింక్ చేసుకోవాలి. దీంతో పీఎఫ్ విత్ డ్రా, అకౌంట్ ట్రాన్స్‌ఫర్, పెన్షన్ వంటి సేవలు ఆన్‌లైన్‌లో సులువుగా పొందవచ్చు. యూఏఎన్ పోర్టల్‌లోకి వెళ్లి మీరు సులువుగా కేవైసీ వివరాలు అప్డేట్ చేసుకోవచ్చు.

**కేవైసీ వివరాలు చూసుకోండి..**

ఉద్యోగాలు మారాలనుకునేవారు, పీఎఫ్ డబ్బులు విత్ డ్రా చేయాలనుకునేవారు ఖచ్చితంగా కేవైసీ రికార్డులు సరిగ్గా ఉండేలా చూసుకోవాలి. ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డు వంటి వివరాలను ఈపీఎఫ్‌వో పోర్టల్‌లో అనుసంధానించాలి. ఆన్‌లైన్‌లో ఈపీఎఫ్ఓ సేవలు పొందాలంటే వీటిని లింక్ చేసుకోవడం అనేది తప్పనిసరి. లేకపోతే మీరు ఎలాంటి సర్వీసులు పొందలేరు. ఆన్‌లైన్‌లో పీఎఫ్ విత్ డ్రా, కంపెనీ మారినప్పుడు పీఎఫ్ అకౌంట్ బదిలీ, పెన్షన్ క్లెయిమ్ ప్రాసెసింగ్, ప్రొఫైల్ వెరిఫికేషణ్, వేగవంతమైన క్లెయిమ్ పరిష్కారం వంటి పనులకు కేవైసీ వివరాలు అవసరం. తప్పుడు లేదా అసంపూర్తిగా సమాచారం ఉండటం వల్ల ఆన్ లైన్ సేవలు పొందే సమయంలో ఇబ్బందులు ఎదురుకావొచ్చు.

కేవైసీ వివరాలు అప్డేట్ చేయాలంటే..?

ఆన్‌లైన్‌లో కేవైసీ వివరాలు అప్డేట్ చేయాలంటే.. ముందుగా కొన్ని పరిశీలించుకోవాలి. యూఏఎన్ నెంబర్ యాక్టివ్‌గా ఉంచుకోవాలి. యూఏఎన్ పోర్టల్ పాస్ వర్డ్, ఆధార్‌తో మొబైల్ నెంబర్ లింక్ అయి ఉండటం, పాన్ కార్డు వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు అన్నీ ముందుగా సిద్ధం చేసుకుని ఉండాలి. ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నెంబర్ యాక్టివ్‌గా ఉండేలా చూసుకోవాలి.

ఆన్లైన్‌లో ఎలా చేసుకోవాలి..?

ఈపీఎఫ్ఓ పోర్టల్‌లోకి వెళ్లండి

మేనేజ్ అనే ట్యాబ్‌పై క్లిక్ చేయండి

కేవైసీ అనే ఆప్షన్ ఎంచుకోండి

ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్, పాస్ పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్‌లలో ఏది అప్డేట్ చేయాలనుకుంటున్నారనేది ఎంచుకోండి

వివరాలను నమోదు చేయండి

డిక్లరేషన్ బాక్స్‌పై టిక్ చేయండి

# మన దేశంలోని బిలియనీర్లు తమ డబ్బును ఎక్కడ దాచుకుంటున్నారు? సంపన్నుల 'పెట్టుబడి రహస్యం' ఇదీ!




భారతదేశంలో రూ. 10 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ సంపద ఉన్న బిలియనీర్ కుటుంబాల పెట్టుబడి శైలి గత రెండేళ్లుగా ఒక వినూత్న మార్పుకు లోనైంది. సాధారణ ప్రజలు ఆశ్రయించే మ్యూచువల్ ఫండ్స్ లేదా సిప్ విధానాలను పక్కన పెట్టి, వారు ఇప్పుడు 'ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్' వైపు పరుగులు తీస్తున్నారు. సెబీ నిబంధనల పరిమితులు లేని ఈ ఫండ్లు.. దేశీయంగా వేగంగా ఎదుగుతున్న చిన్న, మధ్య తరహా పరిశ్రమలలో పెట్టుబడులు పెడుతూ ఊహించని రీతిలో సంపదను సృష్టిస్తున్నాయి. ఆ రహస్యాలు ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం. రిస్క్ ఎక్కువగా ఉన్నా.. రిటర్న్లు అంతకంటే భారీగా వచ్చే రంగాన్ని దేశంలోని అపర కుబేరులు ముందే పసిగట్టారు. రక్షణ రంగ విడిభాగాలు, స్పెషాలిటీ కెమికల్స్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో ఏటా 25% నుండి 40% ఆదాయ వృద్ధిని నమోదు చేస్తున్న చిన్న కంపెనీలే బిలియనీర్ల ప్రధాన లక్ష్యంగా మారాయి. ప్రపంచ మార్కెట్లు అస్థిరంగా ఉన్నప్పటికీ, దేశీయ డిమాండ్‌పై నడిచే ఈ ఎమర్జింగ్ కంపెనీలు ఎలా దూసుకుపోతున్నాయో, సాధారణ పెట్టుబడిదారులు వీరి నుండి నేర్చుకోవాల్సిన ఆర్థిక పాఠాలు ఏంటో ఇప్పుడు వివరంగా చూద్దాం.. మ్యూచువల్ ఫండ్లకు ఉన్న 'స్పీడ్-బ్రేకర్' ఏంటి? భారతదేశంలో సాధారణ ఇన్వెస్టర్లకు మ్యూచువల్ ఫండ్లు ఒక గొప్ప వేదికగా నిలిచాయి. అయితే, సెబీ నిబంధనల ప్రకారం, ఏ మ్యూచువల్ ఫండ్ మేనేజర్ కూడా తన ఫండ్ పరిధిలోని పెద్ద మొత్తాన్ని (ఉదాహరణకు 20%) ఒకే కంపెనీలో పెట్టుబడి పెట్టకూడదు. నష్టభయాన్ని తగ్గించడానికి ఈ నిబంధన తెచ్చినప్పటికీ, అపారమైన వృద్ధి సామర్థ్యం ఉన్న రూ. 200 కోట్ల చిన్న మార్కెట్ క్యాప్ కంపెనీలలో మ్యూచువల్ ఫండ్లు పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టలేవు. ఈ నిబంధనే పెద్ద పెట్టుబడిదారులకు ఒక స్పీడ్ బ్రేకర్ లాగా మారి, మార్కెట్ పూర్తి ఊపును అందుకోకుండా నియంత్రిస్తుంది. (ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్) అంటే ఏమిటి? మ్యూచువల్ ఫండ్స్ కంటే భిన్నంగా పనిచేస్తాయి. ముఖ్యంగా కేటగిరీమరియు కేటగిరీ III AIఖీలలో ఫండ్ మేనేజర్లకు కొన్ని ఎంపిక చేసిన కంపెనీలపై లోతైన పరిశోధన చేసి, వాటిలో పెద్ద మొత్తంలో డబ్బును ఇన్వెస్ట్ చేసే పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. పెట్టుబడి పరిమితి: ఈ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి కనీసం రూ. 1 కోటి అవసరం. అందువల్ల సాధారణ రిటైల్ ఇన్వెస్టర్లు ఇందులో నేరుగా భాగస్వాములు కాలేరు. ఇది కేవలం అధిక రిస్క్ తీసుకునే సామర్థ్యం, దీర్ఘకాలిక దృక్పథం ఉన్న బిలియనీర్ల కోసం మాత్రమే ఉద్దేశించబడింది. ఎవరి దృష్టి పడని లాభాల గనులు భారతదేశంలో దీూజు ూవీజు, చీూజు ఎమర్జ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో 5,000 కంటే ఎక్కువ చిన్న కంపెనీలు నమోదై ఉన్నాయి. వీటిలో రక్షణ రంగానికి విడిభాగాలను తయారు చేసే కంపెనీలు, స్పెషాలిటీ కెమికల్స్, డొమెస్టిక్ లాజిస్టిక్స్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలోని కంపెనీలు ఉన్నాయి. ఈ సంస్థలు ఏటా 25% నుండి 40% వరకు ఆదాయ వృద్ధిని నమోదు చేస్తూ బలమైన ఆర్థిక స్థితిలో ఉన్నాయి. పెద్ద మ్యూచువల్ ఫండ్స్ సులభంగా చేరలేని ఈ రంగాలలోనేఖీలు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి.సంక్షోభంలోనూ నిలబడ్డ 'ూవీజు'ల సత్తా! ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు అస్థిరంగా ఉన్నప్పుడు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రధాన సూచీలను దెబ్బతీసినప్పుడు కూడా.. పూర్తిగా దేశీయ మార్కెట్‌పై ఆధారపడే భారతదేశపు ూవీజు కంపెనీలు ఆ ప్రభావానికి లోనుకావు. విస్తృత సూచీల కంటే ఇవి మెరుగైన పనితీరును కనబరుస్తాయి. భారతదేశపు అసలైన వృద్ధి చోదకశక్తి కేవలం నిఫ్టీ 50 కంపెనీలలోనే కాకుండా, ?500 కోట్ల నుండి ?2000 కోట్ల మార్కెట్ క్యాప్ ఉన్న వర్ధమాన కంపెనీలలోనే ఉందని బిలియనీర్లు గట్టిగా నమ్ముతున్నారు.సాధారణ పెట్టుబడిదారులు దీని నుండి ఏమి నేర్చుకోవచ్చు? భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా మారుతున్న, కానీ చాలా మంది దృష్టికి రాని దేశీయ చిన్న కంపెనీలలోనే అసలైన సంపద సృష్టి (ఔమఖశ్రీష్ట్ర జతీమ్ఞ్‌ఱశీఅ) దాగి ఉంది. రాబోయే దశాబ్దంలో మీరు కూడా గణనీయమైన సంపదను నిర్మించుకోవాలనుకుంటే, కేవలం పెద్ద కంపెనీలవైపే కాకుండా, వృద్ధి సంభావ్యత ఎక్కువగా ఉన్న రంగాలపై దృష్టి సారించడం ముఖ్యం. బిలియనీర్లు అనుసరిస్తున్న ఈ స్మార్ట్ రూట్ సాధారణ ఇన్వెస్టర్లకు కూడా స్టాక్ మార్కెట్ ద్వారా అందుబాటులోనే ఉంది.బిలియనీర్ల పెట్టుబడి వ్యూహం మనకు నేర్పే పాఠం ఒక్కటే.. ఎక్కడైతే పరిశోధన లోతుగా ఉండి, భవిష్యత్తులో పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందో అక్కడ పెట్టుబడి పెట్టడమే అసలైన విజయం. స్మార్ట్ ఇన్వెస్టింగ్ ద్వారానే దీర్ఘకాలంలో స్థిరమైన సంపద సాధ్యమవుతుంది.ఈ వ్యాసంలో అందించిన సమాచారం కేవలం మార్కెట్ పోకడల అవగాహన కోసం మాత్రమే. ఇది ఎలాంటి ప్రత్యక్ష పెట్టుబడి సలహా లేదా సిఫార్సు కాదు. స్టాక్ మార్కెట్ మరియుఖీలలో పెట్టుబడులు మార్కెట్ నష్టాలకు లోబడి ఉంటాయి. పెట్టుబడి పెట్టే ముందు సెబీ నమోదిత ఆర్థిక సలహాదారుని సంప్రదించడం శ్రేయస్కరం.

# పెట్రోల్, డీజిల్ ధరలపై బిగ్ రిలీఫ్.. పెరుగుదలకు బ్రేక్ లేటెస్ట్ ధరలు ఇలా..




పెట్రోల్, డీజిల్ ధరలపై వాహనదారులకు బిగ్ రిలీఫ్ లభించింది. బుధవారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. వారం రోజుల్లో ఇంధన ధరలు రెండుసార్లు పెరిగాయి. మంగళవారం కూడా పెరగ్గా.. బుధవారం స్థిరంగా కొనసాగుతున్నాయి. దీంతో ధరల పెంపు నుంచి కాస్త ఊరట లభించిందని చెప్పవచ్చు. వారం రోజుల్లో రెండుసార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో వాహనదారులతో పాటు సామాన్యులపై ప్రభావితం చూపిస్తున్నాయి. దీంతో ఇంధన ధరలు మరింత పెరగుతాయనే వార్తల క్రమంలో బుధవారం కాస్త ఉపశమనం లభించింది. ఇవాళ ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. మంగళవారం లీటర్ పెట్రోల్‌పై 86 పైసలు, డీజిల్‌పై 83 పైసలు పెరగ్గా.. బుధవారం కాస్త శాంతించాయి. దేశవ్యాప్తంగా కొత్త ధరలను చమురు కంపెనీలు ప్రకటించాయి. ఉదయం 6 గంటలకు కంపెనీలు తాజా ధరలను విడుదల చేస్తూ ఉంటాయి. లేటెస్ట్ ధరల్లో ఎలాంటి మార్పులు చోటుచేసుకోలేదు. దీంతో ధరలు స్థిరంగా ఉన్నాయని చెప్పవచ్చు.

**వివిధ నగరాల్లో ధరలు ఇలా..**

ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.98.64 వద్ద కొనసాగుతోండగా.. డీజిల్ రేటు రూ.91.58 వద్ద ఉంది.

ఇక హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.111.88 వద్ద ఉండగా.. డీజిల్ రూ.99.95 పలుకుతోంది.

ఇక చెన్నైలో లీటర్ పెట్రోల్ రూ.104.46, డీజిల్ రూ.96.11 వద్ద ఉంది.

బెంగళూరులో లీటర్ పెట్రోల్ రూ.107.12 వద్ద ఉండగా.. డీజిల్ రూ.95.04 వద్ద కొనసాగుతోంది.

ముంబైలో పెట్రోల్ రూ.107.59, డీజిల్ రూ.94.08గా ఉంది.

కోల్ కత్తాలో లీటర్ పెట్రోల్ ధర రూ.109.70 వద్ద ఉండగా.. డీజిల్ రూ.96.07 వద్ద కొనసాగుతోంది.


గురుగ్రామ్‌లో లీటర్ పెట్రోల్ రూ.99.29 వద్ద కొనసాగుతోండగా.. డీజిల్ రూ.91.80 వద్ద ఉంది.

నోయిడాలో లీటర్ పెట్రోల్ ధర రూ.98.91 వద్ద ఉండగా.. డీజిల్ రూ.92.91గా కొనసాగుతోంది

**వారం రోజుల్లో రెండుసార్లు..**

వారం రోజుల్లో ఏకంగా రెండుసార్లు ధరలు పెరగడంతో సామాన్యుల జేబుపై భారం పడుతోంది. నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయి. అలాగే వాహనదారులు ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వస్తోంది. అయితే మీరు కూడా పెట్రోల్, డీజిల్ ధరలను సులువుగా ప్రతీ రోజు చెక్ చేసుకోవచ్చు. ఇండియన్ ఆయిల్ కస్టమర్లు =ూ అని సిటీ కోడ్ టైప్ చేసి 9224992249 నెంబర్‌కు ఎస్ఎంఎస్ పంపాలి. ఇక బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ కస్టమర్లు =ూ అని టైప్ చేసి 9223112222 నెంబర్‌కు ఎస్ఎంఎస్ పంపాలి. కాగా వారం రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్‌పై రూ.4 మేర పెరిగాయి. ఈ నెల 15వ తేదీన లీటర్‌పై రూ.3 మేర పెంచగా.. మే 19వ తేదీన 90 పైసలు పెంచాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగుతుండగా.. కొంతకాలంగా చమురు కంపెనీలు ధరలను స్థిరంగా ఉంచాయి. దీని వల్ల కంపెనీలకు నష్టం వాటిల్లుతోంది. దీంతో నష్టాల నుంచి తప్పించుకునేందుకు వారంలో రెండుసార్లు ధరలను పెంచాయి. ఈ పెంపు వల్ల నష్టాలు తగ్గినప్పటికీ.. ఇంకా ఒత్తిడి కొనసాగుతూనే ఉంది. దీంతో ధరలు మరింత పెరగవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# బిజీ మార్కెట్లలో 'క్యారీమెన్' కల్చర్ సామాగ్రి మోయడానికి అసిస్టెంట్ దొరికేసాడు!



మీరు ఎప్పుడైనా ఢిల్లీ మార్కెట్లలో షాపింగ్ చేసి ఉంటే, అక్కడ జరిగే తతంగమంతా మీకు ఇప్పటికే తెలిసి ఉంటుంది. ఒక చేత్తో మూడు షాపింగ్ బ్యాగులు, మరో చేత్తో ఆహార ప్యాకెట్లను బ్యాలెన్స్ చేయడం, జేబులోంచి ఫోన్ జారిపోవడం, విపరీతమైన చెమట, రద్దీ. ప్రతి రెండు సెకన్లకు ఎవరో ఒకరు, "భయ్యా సైడ్!" అని అరవడం కామన్. మీరు ఎప్పుడైనా ఢిల్లీ మార్కెట్లలో షాపింగ్ చేసి ఉంటే, అక్కడ జరిగే తతంగమంతా మీకు ఇప్పటికే తెలిసి ఉంటుంది. ఒక చేత్తో మూడు షాపింగ్ బ్యాగులు, మరో చేత్తో ఆహార ప్యాకెట్లను బ్యాలెన్స్ చేయడం, జేబులోంచి ఫోన్ జారిపోవడం, విపరీతమైన చెమట, రద్దీ. ప్రతి రెండు సెకన్లకు ఎవరో ఒకరు, "భయ్యా సైడ్!" అని అరవడం కామన్. మరి ఈ గందరగోళం మధ్యలో ఎక్కడో మీ అత్మీయులు ఇంకా, "జస్ట్ ఇంకొక్క చివరి షాపు" అని చెబుతూనే ఉంటుంది.లజపత్ నగర్, సరోజినీ నగర్, లేదా చాందినీ చౌక్ అయినా సరే, ఈ ప్రసిద్ధ మార్కెట్లలో షాపింగ్ చేయడం ఎప్పుడూ ఒకే సమయంలో ఉత్సాహంగానూ, శారీరకంగా అలసటగానూ ఉండేది. కానీ ఇప్పుడు, ఢిల్లీకి చెందిన ఒక సరికొత్త స్టార్టప్ ఆ కష్టాలను మార్చడానికి ప్రయత్నిస్తోంది. ఇది వేలాది మంది అలసిపోయిన భర్తలను, చిరాకుపడిన ప్రియులను, సతమతమవుతున్న తల్లులను, నిస్సత్తువగా ఉన్న కొనుగోలుదారులను కాపాడే సంజీవనిలా మారింది. మేము 'క్యారీమెన్' గురించి మాట్లాడుతున్నాము. ఇది ఒక సరికొత్త షాపింగ్ సహాయక సేవ దీని ప్రాథమిక సూత్రం ఒక్కటే. "మీరు షాపింగ్ చేయండి. మీ సామాగ్రిని మేము మోస్తాము."

ఆలోచన ఎక్కడ పుట్టింది?

ఈ వినూత్న ఆలోచన చాలా మందికి ఎదురయ్యే ఒక నిత్య అసంతృప్తి నుండి పుట్టింది. దీని వ్యవస్థాపకులు ఇద్దరూ ఢిల్లీ స్థానికులే. వారు తమ కుటుంబాలతో కలిసి రద్దీగా ఉండే మార్కెట్లకు వెళ్తూ పెరిగారు. అంతులేని సంచుల బరువు, సుదీర్ఘ నడకలు, ఆహారం కోసం క్యూలు, శారీరక అలసట కారణంగా షాపింగ్‌లోని అసలు ఆనందం తరచుగా మాయమైపోతుందని వారు గ్రహించారు. "ప్రజలు షాపింగ్ చేయడాన్ని ఇష్టపడతారు, కానీ దానితో వచ్చే శారీరక శ్రమను ద్వేషిస్తారు," అని ఆ స్టార్టప్ ప్రతినిధి అన్నారు.

కేవలం రూ. 149 లకే పర్సనల్ అసిస్టెంట్!

గంటకు కేవలం రూ. 149 చెల్లిస్తే మూడు నాలుగు గంటల ప్యాకేజీల ఎంపికలతో కొనుగోలుదారులకు మార్కెట్ అంతటా వారితో పాటు ఉండే ఒక శిక్షణ పొందిన సహాయకుడు లభిస్తారు. ఆ సహాయకుడు చేసే పనులు ఏంటంటే..? షాపింగ్ బ్యాగులు మోయడం (గరిష్టంగా 12 కేజీల బరువు పరిమితి), దుకాణాలలో సరైన దారి చూపడం, ఫుడ్ కౌంటర్ల వద్ద లాంగ్ క్యూలలో వేచి ఉండటం, పార్కింగ్ ప్రదేశాలు లేదా మెట్రో గేట్ల వరకు సామాగ్రిని చేర్చడం.. ఒక్క మాటలో చెప్పాలంటే, కొనుగోలుదారులు చివరకు తమ చేతులను ఖాళీగా ఉంచుకుని, చాలా తక్కువ ఒత్తిడితో మార్కెట్‌ను ఆస్వాదించగలుగుతారు.

గర్భిణీలు, వృద్ధులతోపాటు పసిపిల్లల తల్లులకు వరం..!

ఈ సేవ నిజంగా సహాయం అవసరమైన వారికి మరింత ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు.. రద్దీగా ఉండే మార్కెట్లలో సంచులు పట్టుకుని నడవడం శారీరకంగా చాలా కష్టం. ఒక కస్టమర్ నిత్యావసరాలు కొనుగోలు చేసేటప్పుడు మార్కెట్‌లో సౌకర్యవంతంగా కదలడానికి ప్రత్యేకంగా ఈ సేవను బుక్ చేసుకుంటున్నారు. అలాగే, పసిపిల్లలున్న తల్లిదండ్రులు ఒక చేత్తో స్ట్రోలర్‌ను, మరో చేత్తో సంచులను పట్టుకోవడం మానవాళికి తెలిసిన అత్యంత కష్టమైన టాస్క్. ఈ స్టార్టప్ అదనపు రుసుముతో సహాయకుడితో పాటు స్ట్రోలర్ అద్దెలను కూడా అందిస్తుంది. ఇక, బట్టలు, బెడ్‌షీట్లు కొనుగోలు చేసే వృద్ధులకు కేవలం కూర్చుని విశ్రాంతి తీసుకోవడానికి ఒక చోటు, ఆహారం ఆర్డర్ చేయడంలో సహాయం లేదా క్యాబ్ కోసం వేచి ఉన్నప్పుడు సపోర్ట్ అవసరమవుతాయి.ఈ అనుభవాన్ని మరింత సౌకర్యవంతంగా చేయడానికి, ఈ బృందం పోర్టబుల్ క్యాంపింగ్ కుర్చీలను కూడా ప్రవేశపెట్టింది. వినియోగదారుడు అలసిపోతే, సహాయకుడు మార్కెట్ మధ్యలోనే ఒక మడత కుర్చీని ఏర్పాటు చేస్తారు. ఎండ, వానల నుండి రక్షణ కోసం గొడుగులు, మొబైల్ ఛార్జింగ్ కోసం పవర్ బ్యాంకులు, తాగునీరు కూడా ఈ సేవలో భాగమే.

**ప్రచారంతో దూసుకుపోతున్న స్టార్టప్**

ఈ స్టార్టప్ ప్రారంభమైన మొదటి నెలలోనే 50కి పైగా బుకింగ్‌లను పూర్తి చేసింది. ఖరీదైన ఇన్‌ఫ్లుయెన్సర్ ప్రచారాల కంటే ఎక్కువగా మౌఖిక ప్రచారం, సహజసిద్ధమైన సోషల్ మీడియా సందడి ద్వారానే ఈ కాన్సెప్ట్ వ్యాపించింది. ప్రస్తుతానికి ఈ సేవ లజపత్ నగర్‌లో నడుస్తోంది, కానీ త్వరలోనే చాందినీ చౌక్‌లో కూడా విస్తరించనున్నారు.ఇలాంటి స్టార్టప్‌లు షాపింగ్ చేసేటప్పుడు ఉండే శారీరక ఒత్తిడిని తగ్గించడంలో ఖచ్చితంగా సహాయపడవచ్చు. కానీ, మన అత్యంత మధురమైన షాపింగ్ జ్ఞాపకాలలో కొన్ని మనతో పాటు వచ్చే వ్యక్తులతోనే ముడిపడి ఉంటాయి. కేవలం తన కుటుంబంతో సమయం గడపాలనే ఉద్దేశంతో నిశ్శబ్దంగా సంచులు మోసే తండ్రి, ఇష్టం లేకపోయినా నియమించబడిన కూలీగా వెంట వచ్చే సోదరుడు, లేదా ట్రయల్ రూమ్‌ల బయట గంటసేపు ఓపికగా వేచి ఉండే భర్త ఇచ్చే ప్రేమ విలక్షణమైనది. క్యారీమెన్ మీ చేతిలోని బరువును తగ్గించగలదు కానీ, మీ ప్రియమైనవారు మీ పక్కన ఉండటం వల్ల కలిగే భావోద్వేగపరమైన ఆనందాన్ని ఏ సేవ కూడా భర్తీ చేయలేదు!

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com